# పుస్తక పఠన కళను నేటి యువత నిర్లక్ష్యం చేస్తున్నారా?!

విశ్వ రహస్యాలను తెలుసుకోవడానికి, అంతరిక్ష గుట్టును విప్పడానికి, ప్రముఖుల జీవిత విశేషాలను అర్థం చేసుకోవడానికి, మన చూడని ప్రదేశాలను అక్షరయాత్రలో వీక్షించడానికి, మానవ నాగరికత పరిణామాన్ని తెలుసుకోవడానికి, జీవితాన్ని సుసంపన్నం చేసుకోవడానికి, మూర్తిమత్వం విరబూయడానికి, జీవన పోరాటంలో ఎదురు దెబ్బలను తట్టుకొని నడవడానికి, లక్ష్యాలను సునాయాసంగా ఛేదించడానికి, మనలోకి మనం తొంగి చూడడానికి, చీకటి దారుల్లో వెలుతురు మార్గాన్ని ఎన్నుకోవడానికి, నీ గూర్చి నువ్వు అవగాహన పరుచుకోవడానికి, మానవ జీవితాల్లో సంక్లిష్టతలను జీర్ణించుకోవడానికి, జీవిత పరమార్థాన్ని అర్థం చేసుకోవడానికి, విజ్ఞాన వివేకాలను సమపార్జించడానికి, ఊహా జగత్తులో విహరించడానికి, ఆలోచనాశక్తిని విస్తృత పరుచుకోవడానికి అందుబాటులో ఉన్న ఏకైక ఉత్తమ సాధనం పుస్తకాలను చదవలగడమే అని చరిత్ర నిరూపించింది. పుస్తక పఠన నైపుణ్యంతో వివిధ అంశాలను అధ్యయనం చేసి తెలియని విషయ పరిజ్ఞానాన్ని తెలుసుకోవడం, మానసిక వికాస దిశగా అడుగులు వేయడం, అజ్ఞాన చీకట్ల నుంచి విజ్ఞాన వెలుగుల దిశగా పయనించడమే "పుస్తక పఠన కళ లేదా ఆర్ట్ ఆఫ్ రీడింగ్" అని అర్థం చేసుకోవాలి. మనకు వచ్చిన సందేహాలకు, అర్థవంతమైన ప్రశ్నలకు చక్కటి సమాధానాలను ప్రదానం చేసేదే పుస్తక పఠన కళ అవుతుంది.

**పుస్తక పఠన ప్రయోజనాలు:**

పుస్తకం చదవడం శ్వాస తీసుకోవడం లాంటిది. ఒక పుస్తకం, ఒక కలం, ఒక గురువు, ఒక బ్లాక్ బోర్డు అనేవి ప్రపంచాన్ని మార్చగలిగే మహత్తర శక్తిని కలిగి ఉంటాయి. సంపాదన కరిగి పోవచ్చు, భూములను కోల్పోవచ్చు, ధనాన్ని ఖర్చు చేయవచ్చు, కాని పుస్తకం ద్వారా నేర్చుకున్న విజ్ఞానం తరిగి పోలేని అపూర్వ శాశ్వత ఆస్తి అవుతుంది. పుస్తక పఠనంతో విజ్ఞాన వికాసం, వివేకం విస్ఫారడం, సమాచారం తెలుసుకోవడం, ఊహల రెక్కలు విచ్చుకోవడం, జీవితంలో కొత్త కోణాన్ని చూపించడం,కెరీర్‌ను మెరుగుపరుచుకోవడం, క్రమశిక్షణ పెంచుకోవడం, ఉన్నత ఉద్యోగాన్ని పొందేలా ఉపకరించడం, నూతన ఆలోచనలకు బీజాలు పడడం, చరిత్రను తెలుసుకోవడం, సామాజిక సంబంధాలను మెరుగుపరుచికోవడం, మానసిక ఒత్తిడిని దూరం చేసుకోవడం, ఆత్మవిశ్వాసాన్ని పెంచుకోవడం, పరిశోధనాత్మక ఊహాశక్తిని కలిగించడం, గొప్ప వారి జీవిత చరిత్రలు తెలుసుకోవడం, ఆకర్షణీయ వ్యక్తిగా ఎదగడం, పదజాల విస్తరణ, ఆశావహ దృక్పథాన్ని పెంచడం/మార్చి వేయడం, వినోదాలను అందించడం, విశ్రాంతి వేళ మంచి నేస్తంగా మారడం, స్ఫూర్తిని అందించడం, మెదడు వికసితం కావడం, స్వతంత్ర ఆలోచనామృత శక్తిని పెంపొందించడం, సత్యాన్ని శోధించడం, సృజనాత్మకత పెంచడం, విశ్లేషణాత్మక సామర్థ్యాన్ని పెంచడం లాంటి ప్రయోజనాలతో మనసుకు స్వేచ్ఛను కలిగించి సన్మార్గాన్ని చూపిస్తుంది. బహుముఖ మానసిక వికాసానికి, భాషలో పట్టు సాధించడానికి, పేరు ప్రఖ్యాతుల సంపాదనకు పుస్తక పఠనం దోహదపడుతుందనడంలో సందేహం లేదు. ఏకాగ్రతతో చదవడం వల్ల పారిభాషిక పదకోశం, విషయ అవగాహన, క్రిటికల్ థింకింగ్, అనలిటికల్ థింకింగ్, జీవితాన్ని సంపూర్ణంగా అర్థం చేసుకోవడం, జ్ఞాన/భాషా ప్రవాహం, రాయడం/వేగంగా చదవడమనే కళను తెలుసుకోవడం, ప్రపంచాన్ని చూపించే గవాక్షంగా, పఠనాభిలాష పెరగడం, అల్ప జ్ఞాని నుంచి వేధావి వరకు ఎదిగేందుకు ఉపకరించడం లాంటి అనేక ప్రయోజనాలు కలుగుతాయి. చిన్నతనం నుంచే పిల్లలకు పుస్తకాలు చదవడమనే అలవాటు చేస్తే వారు భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదుగుతారని గత అనుభవాలు రుజువు చేస్తున్నాయి.

**డిజిటల్ యుగంలో పుస్తక పఠనం:**

మంచి పుస్తకాన్ని చదివినపుడు పొందే అనుభూతులు వర్ణణాతీతమని మనకు తెలుసు. నేటి ఆధునిక వేగవంతమైన జీవితంలో అనంత సమాచారం మనల్ని ఉక్కిరిబిక్కిరి చేస్తున్న సమయంలో చదవడానికి తీరికలేని ఆధునిక ఉరుకులు పరుగులు మన ఊపిరిని శాసిస్తున్నాయి. ఆఫ్‌లైన్‌లోగాని, ఆన్‌లైన్‌లోగాని చదవడం విధిగా అలవాటు చేసుకోవాలి. మనలోని సృజనను తట్టి లేపడానికి పుస్తక పఠనం ఇంధనంగా పని చేస్తుంది. చరిత్రలో నిలిచిన వారందరూ చదువు మహిమను అవగతం చేసుకున్నవారే అని మనకు తెలుసు. 'పుస్తకాలు నా మనసుకు దగ్గరైన నేస్తాలు, నా గృహమే వేల పుస్తకాలతో కూడిన ఓ గ్రంథాల దేవాలయం, పుస్తకాలే నా వద్ద ఉన్న అపూర్వ సంపద' అంటూ భారత రత్న ఏ పి జె అబ్దుల్ కలాం అన్న వాక్యాలు మనకు గుర్తున్నాయి. దేశ జనాభా ఏకాగ్రతతో చదివితే దేశం అభివృద్ధి దిశగా కదులుతుందని మనం నమ్ముతున్నాం. దేశ అసలైన ఆస్తి మేధో సంపదే అని మనం గుర్తించాం. జాతీయ విద్యావిధానం-2020 ఉద్దేశ్యాల్లో విజ్ఞాన సమాజ స్థాపన, ప్రపంచ స్థాయి మేధో సంపత్తి నిర్మాణం, ప్రపంచ విలువలను ప్రేగు చేసుకోవడం లాంటివి నిర్ణయించడం జరిగింది.

**విద్యతోనే బహుముఖీన వికాసం:**

గొప్ప పుస్తకాల పఠనం మన జీవితాలను మలుపు తిప్పగలవు, మరి కొన్ని అశ్లీల పుస్తకాలు పాతాళంలోకి కూడా నెట్టగలవు. కొన్ని పుస్తకాలను స్పృశించి వదిలేయడం, మరి కొన్నింటిని లోతుగా అర్థం చేసుకోవడం, కొని పునశ్చరణ చేసుకోవడం పాఠకుడికి తెలియాలి. చిరిగిన చొక్కానైనా తొడుక్కొని ఒక మంచి పుస్తకాన్ని కొనుక్కోమని పెద్దలు అంటూ వస్తున్న విషయం మనకు తెలుసు. విద్యావంతమైన సమాజం ద్వారా రాజకీయ, సామాజిక, ఆర్థిక, ఆధ్యాత్మిక, సాంస్కృతిక వికాసం రాజ్యమేలుతుందని తెలుసుకోవాలి. విద్యావంతులు అధికంగా ఉన్న దేశాలు అభివృద్ధిలో ముందుండడం, తలసరి ఆదాయాలు అధికంగా ఉండడం, జీవన ప్రమాణాలు మెరుగుపడడం, శాంతి నెలకొనడం, క్రమశిక్షణ కలిగిన సమాజ విలువలు నెలకొనడం తప్పనిసరిగా జరుగుతుంది. పుస్తక పఠనాన్ని నమ్ముకున్న సమాజంలో ఆలోచనాశక్తి పెరగడం, ఆవిష్కరణలు బయట పడడం, విలక్షణ ఆలోచనలు పురుడు పోసుకోవడం అనాదిగా జరుగుతూనే ఉన్నది. నేటి అంతర్జాల వలయంలో చిక్కిన యువత పుస్తక పఠనానికి ద్వితీయ ప్రాధాన్యం ఇవ్వడం, దృశ్యశ్రవణ వీక్షణకు మొగ్గు చూపడం రాబోయే ప్రమాదానికి సంకేతంగా నిలుస్తున్నది.

**జాతీయ డిజిటల్ లైబ్రరీ స్థాపన:**

పుస్తక పఠన ప్రాధాన్యాన్ని గుర్తించిన కేంద్ర ప్రభుత్వం ఇటీవల 'జాతీయ డిజిటల్ గ్రంథాలయాలను' ఏర్పాటు, ప్రఖ్యాత పుస్తకాలను పౌరులకు అందుబాటులో ఉంచడానికి సంకల్పించడం ముదావహం. గ్రామ పంచాయితీల్లో గ్రంథాలయాల నుంచి జాతీయ డిజిటల్ గ్రంథాలయాలను ఏర్పాటు చేయడం వరకు అన్ని సదుపాయాలు పుస్తకపఠనాన్ని పెంచాలని ఉద్దేశించినవే అని తెలుసుకోవాలి. దేశంలో అక్షరాస్యత రేటు కన్న విద్యావంతుల రేటు పెరిగితేనే దేశం అసలైన సుస్థిరాభివృద్ధిని పొందుతుందని మనకు విధితమే. పుస్తకాలను చదివి శారీరక మానసిక వికాసాన్ని పెంచుకుంటూ, ఉద్యోగ ఉపాధులను పొందడం జరగాలి. చదువుకున్న వారికి అనంత అవకాశాల ద్వారాలు తెరుచుకొని ఉంటాయి. అనంత జ్ఞానం పుస్తకాల్లో నిక్షిప్తం కావడంతో దానిని ఆస్వాదించడానికి పఠన శక్తిని పెంచుకోవాలి. చదవడమనే అలవాటు మెదడుకు చైతన్యం కలిగించడమే కాకుండా సంపూర్ణ వ్యక్తిత్వ వికాసానికి పునాదిగా కూడా పని చేస్తుంది. మనకు ఏం తెలియకపోయినా ఫరవా లేదు కాని మన సమీపంలో గ్రంథాలయం ఎక్కడ ఉందో తెలియడం ప్రధానమని నమ్ముదాం, పుస్తకాలు చదవడం అలవాటుగా చేసుకుందాం.

పుస్తకాలు అపార జ్ఞాన నిధులు, సంతోషానికి పునాదులు. 'విద్య లేని వాడు వింత మనిషి అయితే విద్యావంతుడు అనంత శక్తిమంతుడు' అని నమ్మాలి. నేటి విద్యావంతులందరూ ప్రాంతీయ భాష, జాతీయ భాష, అంతర్జాతీయ భాషా పుస్తకాలను చదువుతూ విద్యావేత్తలు గానే కాకుండా సంస్కారవంతులుగా దేశాభివృద్ధిలో భాగస్వామ్యం తీసుకుం దాం. అజ్ఞాన చిక్కటి చీకట్ల సమాజంలో విజ్ఞాన కాంతులను నలుదిశలా వెలిగిద్దాం. జై జవాన్, జై కిసాన్, జై విద్వాన్ అంటూ సగర్వంగా నినదిద్దాం.



– డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి
99497 00037

# తమిళనాడులో విద్యుత్ కేంద్రాలకు బొగ్గు సరఫరా

న్యూఢిల్లీ, ఆగస్టు 1:తమిళనాడు ఉత్పత్తి యూనిట్లకు రోజుకు 72000 ఎంటి బొగ్గు సరఫరాకు హామీ ఇవ్వవలసింది తమిళనాడు ప్రభుత్వం నుంచి బొగ్గు మంత్రిత్వ శాఖ సూచనలను అందుకుంది. ఇందుకు సంబంధించి సరఫరా స్థితిగతులను తమిళనాడు ప్రభుత్వానికి వివరించడం జరిగింది. ఆర్థిక సంవత్సరం 2023-23లో సానుకూల వార్షిక కాంట్రాక్టు పరిమాణంలో కోల్ ఇండియా లిమిటెడ్ (సిఐఎల్) కింద పనిచేస్తున్న టాంగెడ్కో (ంంఔఉఇఆఅూ ) మొత్తం 4.65 మిలియన్ మెట్రిక్ టన్నుల (ఎంఎంటి)లో 97% వాస్తవరూపంలో 4.5 ఎంఎంటిల బొగ్గును సరఫరా చేసింది. అంతేకాకుండా, టాంగెడ్కోకు అవగాహనా పత్రం (ఎంఒయు) కింద సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ (ఎస్‌సిసిఎల్) కూడా బొగ్గును సరఫరా చేస్తోంది.

విద్యుత్ రంగానికి బొగ్గు సరఫరా సమస్యలను పరిష్కరించేందుకు, విద్యుత్ మంత్రిత్వ శాఖ, బొగ్గు మంత్రిత్వ శాఖ, రైల్వే మంత్రిత్వ శాఖ, కేంద్ర విద్యుత్ అథారిటీ (సిఇఎ), కోల్ ఇండియా లిమిటెడ్ (సిఐఎల్), సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ (ఎస్‌సిసిఎల్) ప్రతినిధులతో ఏర్పడిన అంతర్ మంత్రిత్వ ఉపబృందం క్రమం తప్పకుండా సమావేశమై థర్మల్ విద్యుత్ కేంద్రాలకు బొగ్గు సరఫరాను మెరుగుపరచడంతో పాటు, విద్యుత్ రంగానికి సంబంధించి విద్యుత్ కేంద్రాలలో కీలకమైన బొగ్గు స్టాకు పరిస్థితిని ఉపశమింపచేయడం సహా ఈ రంగానికి సంబంధించి ఏర్పడే ఏవైనా ఆకస్మిక పరిస్థితులను ఎదుర్కోవడం వంటి వివిధ కార్యాచరణకు సంబంధించిన నిర్ణయాలు తీసుకుంది.

దీనికి అదనంగా, రైల్వే బోర్డు చైర్మన్, బొగ్గు మంత్రిత్వ శాఖ కార్యదర్శి, పర్యావరణం, అడవులు, వాతావరణ మార్పు మంత్రిత్వ శాఖ కార్యదర్శి, బొగ్గు సరఫరా మెరుగుపరచడాన్ని పర్యవేక్షించేందుకు, విద్యుత్ ఉత్పాదన సామర్థ్యాన్ని పర్యవేక్షించేందుకు విద్యుత్ మంత్రిత్వ శాఖ కార్యదర్శితో అంతర్ మంత్రిత్వ శాఖల కమిటీ (ఐఎంసి)ని ఏర్పాటు చేసింది. ఐఎంసి అవసరమైనప్పుడు ప్రత్యేక ఆహ్వానితులుగా నూతన, పునరుత్పాదక ఇంధన కార్యదర్శిలతో సిఇఎ చైర్‌పర్సన్‌లను అంతర్ మంత్రిత్వ శాఖల కమిటీ (ఐఎంసి)లో చేర్చుకుంటుంది. ఈ సమాచారాన్ని కేంద్ర బొగ్గు, గనులు, పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి శ్రీ ప్రహ్లాద్ జోషి సోమవారం రాజ్యసభకు ఇచ్చిన లిఖితపూర్వక సమాధానంలో ఇచ్చారు.

# వాణిజ్య బొగ్గు గనుల మైనింగ్ కింద వేలం వేసిన బొగ్గు బ్లాకుల వివరాలు

న్యూఢిల్లీ, ఆగష్టు 1:ఈరోజు వరకు వాణిజ్య వేలంలో అందించే బొగ్గు గనుల వివరాలు, విడతల వారీగా, రాష్ట్రాల వారీగా అనెక్చర్ -1లో చూడవచ్చు.

బొగ్గు గనిని కేటాయించిన తర్వాత, కేటాయింపు పొందిన వ్యక్తి/ సంస్థ బొగ్గు ఉత్పత్తిని ప్రారంభించే ముందుగా పర్యావరణ, అడవులు, వాతావరణ మార్పు (ఎంఇఇఎఫ్ ఉసిసి) మంత్రిత్వ శాఖ నుంచి పర్యావరణ, అటవీ అనుమతులను పొందవలసి ఉంటుంది. పర్యావరణ ప్రభావం, వృక్ష ఉ జంతుజాలం, అడవులు, వన్యప్రాణుల పరిరక్షణ ఉ కాలుష్య నియంత్రణ, నివారణ, అడవుల పెంపకం, క్షీణించిన ప్రాంతాల పునరుద్ధరణ, జంతువుల సంక్షేమం, పర్యావరణ, అటవీ అనుమతులు ఇచ్చేందుకు పరిగణనలోకి తీసుకునే ప్రధాన అంశాలు.

వాణిజ్య మైనింగ్ కోసం విజయవంతంగా వేలం వేసిన 86 బొగ్గు గనులలో ఇప్పటివరకూ 5 బొగ్గు గనులు మాత్రమే పని చేస్తుండగా, ఈ గనులలోని అటవీ భూమి వివరాలు అనెక్చర్ 2లో జోడించడం జరిగింది.

# జూన్ 2022తో పోలిస్తే జూన్ 2023లో 8.2 శాతం పెరిగిన ఎనిమిది ప్రధాన పరిశ్రమల సంయుక్త సూచిక

న్యూఢిల్లీ, ఆగష్టు 1:జూన్ 2022 సూచికతో పోలిస్తే ఎనిమిది ప్రధాన పరిశ్రమల (ఎఅఎ) సంయుక్త సూచిక జూన్ 2023లో 8.2 శాతం (ప్రస్తుత గణాంకాల ఆధారంగా) పెరిగింది. ఉక్కు, బొగ్గు, సిమెంట్, రిఫైనరీ ఉత్పత్తులు, సహజ వాయువు, ఎరువులు విద్యుత్ ఉత్పత్తిలో పెరుగుదల కనిపించింది. జూన్ 2023 గత సంవత్సరం సంబంధిత నెల కంటే. ఎఅఎ సూచీలు ఎనిమిది ప్రధాన పరిశ్రమల ఉత్పత్తుల సంయుక్త ప్రతేక ప్రగతి ని వెల్లడిస్తుంది. బొగ్గు, ముడి చమురు, సహజ వాయువు, రిఫైనరీ ఉత్పత్తులు, ఎరువులు, ఉక్కు సిమెంట్ విద్యుత్. ఎనిమిది ప్రధాన పరిశ్రమలు పారిశ్రామిక ఉత్పత్తి సూచిక (ఎఎఖ)లో చేర్చిన వస్తువుల భాగంలో 40.27 శాతం కలిగి ఉంటాయి. వార్షిక నెలవారీ సూచికలు వృద్ధి రేట్ల వివరాలు వరుసగా అనుబంధం ఎ ఉ ఎఎలో అందుబాటులో ఉన్నాయి.మార్చి 2023కి ఎనిమిది ప్రధాన పరిశ్రమల సూచిక తుది వృద్ధి రేటు దాని అంచనా కాల స్థాయి 3.6 శాతం నుంచి 4.2 శాతానికి సవరించారు. 2023-24 ఏప్రిల్ నుంచి జూన్ త్రైమాసికంలో ఎఅఎ సంచిత వృద్ధి రేటు గత సంవత్సరం సంబంధిత కాలంతో పోల్చితే 5.8 శాతం (ప్రస్తుతం) నమోదైంది.

బొగ్గు – బొగ్గు ఉత్పత్తి (భాగం: 10.33 శాతం) జూన్ 2022 కంటే జూన్, 2023లో 9.8 శాతం పెరిగింది. దీని సంచిత సూచిక 2023-24 ఏప్రిల్ నుంచి జూన్ త్రైమాసికంలో మునుపటి సంవత్సరం ఇదే కాలంతో పోలిస్తే 8.7 శాతం పెరిగింది. .ముడి చమురు – ముడి చమురు ఉత్పత్తి (భాగం: 8.98 శాతం) జూన్ 2023లో జూన్, 2023లో 0.6 శాతం క్షీణించింది. దీని సంచిత సూచిక ఏప్రిల్ నుంచి జూన్ త్రైమాసికంలో 2023-24 పోయిన సంవత్సర సంబంధిత కాలంలో పోలిస్తే 2.0 శాతం క్షీణించింది..సహజ వాయువు – సహజ వాయువు ఉత్పత్తి (భాగం: 6.88 శాతం) జూన్ 2022 కంటే జూన్, 2023లో 3.6 శాతం పెరిగింది. దీని సంచిత సూచిక ఏప్రిల్ నుంచి జూన్ త్రైమాసికంలో 2023-24 పోయిన సంవత్సర సంబంధిత కాలంలో 0.1 శాతం పెరిగింది.

పెట్రోలియం రిఫైనరీ ఉత్పత్తులు – పెట్రోలియం రిఫైనరీ ఉత్పత్తి (భాగం: 28.04 శాతం) జూన్, 2022 కంటే జూన్, 2023లో 4.6 శాతం పెరిగింది. దీని సంచిత సూచిక ఏప్రిల్ నుంచి జూన్ త్రైమాసికంలో 2023-24 మునుపటి సంవత్సర సంబంధిత కాలంతో పోలిస్తే 1.9 శాతం పెరిగింది.

ఎరువులు – ఎరువుల ఉత్పత్తి (మొత్తంలో వాటా/భాగం: 2.63 శాతం) జూన్ 2022 కంటే జూన్, 2023లో 3.4 శాతం పెరిగింది. దీని సంచిత సూచీ ఏప్రిల్ నుంచి జూన్ త్రైమాసికంలో 11.3 శాతం పెరిగింది. .

ఉక్కు – ఉక్కు ఉత్పత్తి (భాగం: 17.92 శాతం) జూన్ 2022 కంటే జూన్, 2023లో 21.9 శాతం పెరిగింది. దీని సంచిత సూచీ 2023-24 ఏప్రిల్ నుంచి జూన్ త్రైమాసికంలో మునుపటి సంవత్సరం ఇదే కాలంతో పోలిస్తే 15.9 శాతం పెరిగింది. .

సిమెంట్ – సిమెంట్ ఉత్పత్తి (బరువు: 5.37 శాతం) జూన్ 2022 కంటే జూన్, 2023లో 9.4 శాతం పెరిగింది. దీని సంచిత సూచీ, ఏప్రిల్ నుంచి జూన్ త్రైమాసికంలో 2023-24 మునుపటి సంవత్సరం ఇదే కాలంలో 12.2 శాతం పెరిగింది. .విద్యుత్ – విద్యుదుత్పత్తి (బరువు: 19.85 శాతం) జూన్ 2022 కంటే జూన్, 2023లో 3.3 శాతం పెరిగింది. దీని సంచిత సూచిక 2023-24 ఏప్రిల్ నుంచి జూన్ త్రైమాసికంలో మునుపటి సంవత్సరం ఇదే కాలంలో 1.0 శాతం పెరిగింది.

# జగన్ చేతుల మీదుగా వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు



అమరావతి, ఆగష్టు 1:కైలాసపురం పోర్టు ఆసుపత్రి వద్ద ఇనార్బిట్ మాల్‌కు శంకుస్థాపన చేస్తారు. తదుపరి జీవీఎంసీ ఆధ్వర్యంలో నగరంలో చేపట్టనున్న 50 అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నారు సీఎం వైఎస్ జగన్. ఇక, ఆ తర్వాత మధ్యాహ్నం సిరిపురం కూడలిలోని ఏయూ ప్రాంగణానికి చేరుకుంటారు. అక్కడ ఎలిమెంట్ ఫార్మా ఇంక్యుబేషన్, బయో మోనిటరింగ్ హబ్‌తో పాటు మరో నాలుగు భవనాలను ప్రారంభిస్తారు. మ ఏయూ నుంచి బయలుదేరి బీచ్‌రోడ్డులోని ఏయూ కన్వెన్షన్ సెంటర్‌కు వెళ్లనున్నారు. అక్కడ విద్యార్థులతో జరిగే ముఖాముఖిలో పాల్గొంటారు. ఆయా కార్యక్రమాలు ముగిసిన తర్వాత కన్వెన్షన్ సెంటర్ నుంచి బయలుదేరి విమానాశ్రయానికి చేరుకుంటారు. ప్రత్యేక విమానంలో విజయవాడ బయల్దేరనున్న సీఎం జగన్.. అక్కడి నుంచి తాడేపల్లిలోని తన నివాసానికి చేరుకుంటారు.

# 2022-23లో మెరుగైన బొగ్గు ఉత్పత్తిని సాధించిన తొమ్మిది రాష్ట్రాలు

న్యూఢిల్లీ, ఆగష్టు 1:దేశం 2022-23వ ఆర్థిక సంవత్సరంలో ఎన్నడూ లేని విధంగా అత్యధిక బొగ్గు ఉత్పత్తిని సాధించింది. అంతకు ముందు ఏడాది, 2021-22లో ఉత్పత్తి చేసిన 778. 21 ఎంటిలతో పోలిస్తే 14.77% వృద్ధితో 2022-23వ సంవత్సరంలో భారతదేశ వ్యాప్తంగా బొగ్గు ఉత్పత్తి 893.19 మిలియన్ టన్నులు (ఎంటి) (తాత్కాలిక గణాంకం) ఉత్పత్తి జరిగింది.

బొగ్గు ఉత్పత్తి 2022-23వ సంవత్సరంలో అస్సాం, ఛత్తీస్‌గఢ్, ఝార్ఖండ్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, ఒడిషా, తెలంగాణ, ఉత్తర్‌ప్రదేశ్ ఉ పశ్చిమ బెంగాల్‌లలో గత ఏడాదితో పోలిస్తే పెరుగుదల నమోదు అయింది.

కాగా, జమ్మూ కాశ్మీర్‌లో అంతకు ముందు ఏడాదితో పోలిస్తే 2022-23వ సంవత్సరంలో బొగ్గు ఉత్పత్తి తగ్గినట్టు నమోదు అయింది.

దేశంలో బొగ్గు అవసరాలను దేశీయ ఉత్పత్తి/ సరఫరా ద్వారా నెరవేరుస్తున్నారు. బొగ్గు దేశీయ ఉత్పత్తిని పెంచి, దేశంలోకి అవసరం లేని బొగ్గు దిగుమతులను నివారించడంపై ప్రభుత్వం దృష్టి పెడుతోంది. దేశీయంగా బొగ్గు ఉత్పత్తిని పెంచడం అన్నది అనవసరమైన బొగ్గు దిగుమతులను నివారించడమే కాక, దేశంలో దిగుమతి చేసుకున్న బొగ్గుపై ఆధారపడటాన్ని తగ్గించవచ్చు.

ఈ సమాచారాన్ని సోమవారం రాజ్యసభకు లిఖితపూర్వకంగా ఇచ్చిన జవాబులో కేంద్ర బొగ్గు, గనులు, పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి శ్రీ ప్రహ్లాద్ జోషీ వెల్లడించారు.

# 5జీ రేడియో యాక్సెస్ నెట్‌వర్క్ సొల్యూషన్ సహకార అభివృద్ధి'కి పరిశ్రమ భాగస్వాములతో కన్సార్టియం ఒప్పందంపై సంతకం చేసిన సి-డాట్

న్యూఢిల్లీ, ఆగష్టు 1:టెలికమ్యూనికేషన్స్ డిపార్ట్‌మెంట్ (డాట్) యొక్క ప్రీమియర్ టెలికాం ఆర్‌డడి సెంటర్ అయిన సెంటర్ ఫర్ డెవలప్‌మెంట్ ఆఫ్ టెలిమాటిక్స్ (సి-డాట్) పరిశ్రమ భాగస్వాములతో కలిసి 'కొలబరేటివ్ డెవలప్‌మెంట్ ఆఫ్ డిసగ్రేటెడ్ 5జీ రేడియో యాక్సిస్ నెట్‌వర్క్ సోల్యూషన్స్' కోసం కన్సార్టియం ఒప్పందంపై సంతకం చేసింది. ఇందులో లేఖ వైర్‌లెస్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్, సిగ్నల్‌ట్రాన్ సిస్టమ్స్ ప్రైవేట్ లిమిటెడ్, సూక్త కన్సల్టింగ్ ప్రైవేట్ లిమిటెడ్ మరియు రిసోనస్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్‌లు ఇందులో ఉన్నాయి. కన్సార్టియం భాగస్వాములు రేడియో కమ్యూనికేషన్ ఉత్పత్తుల అభివృద్ధిలో నిమగ్నమై ఉన్న కంపెనీలు. ఇవి 5జీ, ఎల్‌టిఈ మొదలైన వాటి కోసం రేడియో యాక్సెస్ నెట్‌వర్క్ పరిష్కారాలను అందించడంలో ప్రత్యేకత కలిగి ఉంటాయి.

ఈ ఒప్పందం 'సి-డాట్ సహకార పరిశోధన కార్యక్రమం 2022 (సిసిఆర్‌పి-2022)' కింద రెండవ చొరవ. ఇది తక్కువ ఖర్చుతో కూడిన దేశీయ టెలికాం ఉత్పత్తులు మరియు పరిష్కారాల ఆవిష్కరణ మరియు అభివృద్ధిని ప్రోత్సహించే లక్ష్యాన్ని సాధించడానికి ప్రారంభించబడింది. 5జీ ఓపెన్ రాన్‌ను అభివృద్ధి చేయడానికి వివిడిఎన్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ మరియు వైసిగ్ నెట్‌వర్క్స్ ప్రైవేట్ లిమిటెడ్‌తో ఇటువంటి మొదటి ఒప్పందం సంతకం చేయబడింది.

పబ్లిక్ ఉ ప్రైవేట్ 5జీ నెట్‌వర్క్‌ల కోసం ఎఫ్ఆర్1 మరియు ఎఫ్ఆర్2 బ్యాండ్‌లలో పనిచేసే సామర్థ్యం గల ూ-రాన్ కంప్లైంట్ 5ఉ రాన్ సొల్యూషన్‌ను అభివృద్ధి చేయడం కోసం పార్టీల మధ్య ఈ ఒప్పంది. సి-డాట్ టెస్టింగ్, ఇంటర్‌పెరాబిలిటీ, ఫీల్డ్ ట్రయల్, ప్రూఫ్ ఆఫ్ కాన్సెప్ట్ (పిఓసి) కోసం నిధులు మరియు అవసరమైన మౌలిక సదుపాయాలను అందించడం ద్వారా వ్యాపార ఇంక్యుబేటర్ మరియు ఫెసిలిటేటర్‌గా పనిచేస్తుంది; అందువల్ల ప్రత్యామ్నాయ 5జీ రాన్ దేశీయ ఉత్పత్తుల లభ్యతను నిర్ధారిస్తుంది.

ఒప్పందంపై సంతకం చేసే కార్యక్రమంలో సి-డాట్ సీఈఓ డాక్టర్ రాజ్‌కుమార్ ఉపాధ్యాయ్ మాట్లాడుతూ భారతీయ ఆర్‌డడి యొక్క అద్భుతమైన సామర్థ్యాన్ని హైలైట్ చేశారు. పరిశ్రమ అంతటా సాంకేతిక బలాన్ని పెంచుకోవడానికి సహకార విధానం యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. ఈ భాగస్వామ్యం స్టార్టప్ ఎంఎస్ఎంఈ పర్యావరణ వ్యవస్థలో మరింత మంది టెలికాం ప్లేయర్‌లను సృష్టించడం ద్వారా 5జీ స్పేస్‌లో భారతదేశ స్వావలంబనకు ఉత్ప్రేరకంగా పని చేస్తుందని గౌరవ ప్రధాన మంత్రి "ఆత్మనిర్భర్ భారత్" దార్శనికతకు దోహదపడుతుందని ఆయన అన్నారు. దేశీయంగా రూపొందించబడిన వాణిజ్యపరంగా లాభదాయకమైన మరియు పరిశ్రమ-గ్రేడ్ డిప్లాయబుల్ 5ఉ రాన్ ఎండ్ టు ఎండ్ సొల్యూషన్ యొక్క ఈ అభివృద్ధి మార్కెట్లో ఆరోగ్యకరమైన పోటీని పెంపొందిస్తుంది. భారతీయ మేధో సంపత్తిని పెంచుతుంది మరియు మన దేశం సరసమైన 5జీ పరిష్కారాల యొక్క ప్రముఖ ప్రపంచ సరఫరాదారుగా అవతరిస్తుంది. ఈ కార్యక్రమంలో శ్రీ రాములు టి శ్రీనివాసయ్య, ఫౌండర్ ఉ డైరెక్టర్- లేఖ వైర్‌లెస్ సొల్యూషన్స్; శ్రీ హిమాంషు ఖాస్నిస్, ఫౌండర్ ఉ డైరెక్టర్- సిగ్నల్‌ట్రాన్ సిస్టమ్స్; శ్రీ బాలాజీ రంగస్వామి, సీఈఓ, సూక్త కన్సల్టింగ్; శ్రీ సుబ్బయ్య కె.వి, సీఈఓ, రెసోనస్ టెక్నాలజీస్‌తో పాటు సి-డాట్ డైరెక్టర్లు డాక్టర్ పంకజ్ కుమార్ దలేలా, శ్రీమతి శిఖా శ్రీవాస్తవ కూడా పాల్గొన్నారు.

# మయన్మార్ పౌర నేత ఆంగ్ సాన్ సూకీకి విముక్తి

యంగూన్ ఆగష్టు 1 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: మయన్మార్ పౌర నేత ఆంగ్ సాన్ సూకీకి విముక్తి లభించింది. ఆమెకు సైనిక ప్రభుత్వం క్షమాభిక్ష కల్పించినట్లు తెలుస్తోంది. బుద్ధ పూర్ణిమ సందర్భంగా సైనిక ప్రభుత్వం ఈ ప్రకటన చేసినట్లు భావిస్తున్నారు. 2021లో సూకీని సైన్యం అదుపులోకి తీసుకున్న విషయం తెలిసిందే. వేర్వేరు కేసుల్లో ఆమెను దోషిగా తేల్చారు. అయితే దేశవ్యాప్తంగా దాదాపు ఏడువేల మంది ఖైదీలకు క్షమాభిక్ష కల్పిస్తున్నట్లు స్థానిక మీడియా తెలిపింది.క్షమిభిక్ష కింద ఆమెపై ఉన్న అయిదు కేసుల్ని రద్దు చేశారు. మరో 14 కేసులు అలాగే ఉన్నట్లు తాజా సమాచారం ప్రకారం తెలుస్తోంది. రాజధాని నైపితాలో ప్రస్తుతం నోబెల్ గ్రహీత సూకీని హౌజ్ అరెస్టు చేశారు. గత సోమవారం ఆమెను ప్రభుత్వ బిల్డింగ్‌కు మార్చినట్లు స్థానిక మీడియా తెలిపింది. ఏడాదిగా ఆమె కఠిన జైలు జీవితాన్ని అనుభవించారు. ఎన్నికల ఫ్రాడ్‌కు చెందిన కేసుల్లో ఆమె కోర్టులో పోరాడుతోంది. తనపై చేసిన అభియోగాలను ఆమె ఖండించారు.క్షమాభిక్ష కల్పించినా.. ప్రస్తుతానికి సూకీని గృహనిర్బంధంలోనే ఉంచనున్నట్లు మయన్మార్ రేడియో వెల్లడించింది. 78 ఏళ్ల సూకీ తొలిసారి 1989లో అరెస్టు అయ్యారు. 1991లో ఆమెకు నోబెల్ శాంతి బహుమతి దక్కింది. 2010లో ఆమె హౌజ్ అరెస్టు నుంచి విముక్తి అయ్యారు. 2015 ఎన్నికల్లో ఆమె పార్టీ మయన్మార్‌లో నెగ్గింది. కానీ సంస్కరణలను వ్యతిరేకించిన సైన్యం మళ్లీ తిరుగుబాటు చేసింది. దీంతో ఆమె మళ్లీ 2021లో నిర్బంధంలోకి వెళ్లింది.

# సర్పంచ్ భర్త దౌర్జన్యం.. ఇంటి నుంచి కుటుంబం గెంటివేత

ఆదిలాబాద్, ఆగష్టు 1:తీసుకున్న అప్పు చెల్లించలేదని సర్పంచ్ భర్త దౌర్జన్యంగా ఇంటికి తాళం వేసి ఆ కుటుంబాన్ని బయటకు గెంటివేసిన ఘటన తెలంగాణ రాష్ట్రంలోని ఆదిలాబాద్ జిల్లాలో చోటుచేసుకుంది. జిల్లాలోని ఇచ్చోడ మండలంలోని సిరిచేల్మా గ్రామంలో సోమవారం రాత్రి సిరిచేల్మా గ్రామ సర్పంచ్ లక్ష్మి భర్త కన్నమయ్య అప్పు చెల్లించలేని కుటుంబాన్ని ఇంటికి తాళం వేసి బయటకు గెంటేశాడు. గ్రామంలోని రాజేందర్ అనే వ్యక్తి వద్ద నుంచి గ్రామానికి చెందిన గిరిజనుడు శ్రీనివాస్ 24 వేల రూపాయలు బాకి తీసుకుని తిరిగి చెల్లించినందుకు అప్పు ఇచ్చిన వ్యక్తి సర్పంచి భర్తను ఆశ్రయించాడు. సర్పంచ్ భర్త కన్నమయ్య గిరిజన కుటుంబాన్ని ఇంటి నుంచి బయటకు గెంటివేసి ఇంటికి తాళం వేయించిన సంఘటన చోటుచేసుకుంది.ప్రజలకు ఆదర్శంగా నిలవాల్సిన ప్రజా ప్రతినిధి ఈ విధంగా ఒక నిరుపేద కుటుంబాన్ని బలవంతంగా ఇంటి నుంచి బయటకు గెంటివేసి తాళం వేయడం పట్ల గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. బాధిత వ్యక్తికి న్యాయం జరిగే వరకు అంతా బాధితునికి అండగా ఉంటామని గ్రామస్తులు తెలిపారు. అలాగే సంఘటనకు బాధ్యుడైనటువంటి భర్త పైన క్రిమినల్ కేసు నమోదు చేసి బాధితులకు న్యాయం చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# కీలక ఖనిజాలు నిరంతరాయ సరఫరాకు కృషి

## కీలక ఖనిజాల అన్వేషణపై జీఎస్ఐ మరింత దృష్టి

న్యూఢిల్లీ, ఆగష్టు 1:కీలక, వ్యూహాత్మక ప్రాధాన్యతగల ఖనిజాలైన లిథియం , కోబాల్ట్, వంటి వాటిని గుర్తించి, అవి ఇతర దేశాల నుంచి మన దేశానికి నిరంతరాయంగా సరఫరా జరిగేలా చూసేందుకు, ఖనిజ్ బిదేశ్ ఇండియా లిమిటెడ్ (కె.ఎ.బి .ఐ.ఎల్) పేరుతో ఒక సంయుక్త భాగస్వామ్య సంస్థను ఏర్పాటుచేయడం జరిగింది. ఇందులో మూడు కేంద్ర ప్రభుత్వరంగ సంస్థలైన నేషనల్ అల్యూమినియం కంపెనీ లిమిటెడ్, హిందూస్థాన్ కాపర్ లిమిటెడ్, ఖనిజాన్వేషణ, సంప్రదింపుల సంస్థ ఉన్నాయి.

కె.ఎ.బి.ఐ.ఎల్ ప్రస్తుతం, విదేశాల నుంచి కీలక ఖనిజాలైన లిదియం (ఎల్.ఐ), కోబాల్ట్ (సిఒ) ల ను విదేశాల నుంచి సమకూర్చుకునేందుకు గల అవకాశాలను పరిశీలిస్తోంది. ఇందుకు సంబంధించి, ఆస్ట్రేలియా, అర్జెంటీనా, చిలీ వంటి దేశాల నుంచి దీర్ఘకాలికంగా ఈ ఖనిజాలను తెప్పించుకునేందుకు అక్కడి వివిధ కంపెనీలు,ప్రాజెక్టుల ద్వారా చర్యలు చేపడుతున్నారు.

ఖనిజ మంత్రిత్వశాఖ ఈ ఖనిజాల అన్వేషణపై తీవ్ర దృష్టి పెట్టింది. ఇందుకు సంబంధించి, దేశంలోని జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా (జిఎస్ఐ), ఇతర ఖనిజాన్వేషణ సంస్థలతో కలసి కీలక ఖనిజాల రంగంలో దేశం స్వావలంబన సాధించేందుకు కృషి చేస్తోంది. ఖనిజ మంత్రిత్వశాఖ ఇటీవల దేశానికి అవసరమైన కీలక ఖనిజాల జాబితాను గుర్తించింది. తద్వారా ఈ ఖనిజాల విషయంలో తగిన నిర్ణయాలు తీసుకోవడానికి వీలు కలుగుతుంది. అలాగే హరిత, పరిశుభ్రమైన ఇంధనాల దిశగా దేశం పరివర్తన సాధించడానికి వీలు కలుగుతుంది. కీలక ఖనిజాలు నిరంతరాయంగా సరఫరా అయ్యేలా చూసేందుకు అమెరికా ఏర్పాటు చేసిన ఖనిజ భద్రతా భాగస్వామ్యం ( ఎం.ఎస్.పి)లో ఇండియా భాగస్వామి గా ఉంది. ఇందులో అమెరికాతో పాటు ఆస్ట్రేలియా, కెనడా, ఫిన్లాండ్, ఫ్రాన్స్, జర్మనీ, ఇటలీ, జపాన్, నార్వే, రిపబ్లిక్ ఆఫ్ కొరియా, స్వీడన్, యునైటెడ్ కింగ్డం, యూరోపియన్ యూనియన్లు ఉన్నాయి.

ఈ సమాచారాన్ని కేంద్ర బొగ్గు, గనులు,పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీ ప్రహ్లాద్ జోషి ,రాజ్యసభకు ఇచ్చిన లిఖిత పూర్వక సమాధానంలో తెలిపారు.

# ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో బంగారు నిల్వలు

న్యూఢిల్లీ, ఆగష్టు 1:భారతీయ ఖనిజాల వార్షిక పుస్తకం ప్రకారం 01.04. 2020 నాటికి ఆంధ్రప్రదేశ్‌లో మొత్తం వనరులలో 47.17 టన్నులు ఉన్నాయి. ఇందులో 5.3 టన్నుల నిరూపిత ఒ సంభావ్య నిల్వలు, 41.87 టన్నుల ప్రాథమిక లోహంగా బంగారంతో ఇతర వనరులు ఉన్నాయి.

ఆంధ్రప్రదేశ్‌లోని వివిధ ప్రాంతాలలో జిఎస్ఐ నిర్వహించిన బంగారంపై పరిశోధనల ప్రకారం రామగిరి బంగారు క్షేత్రం, పెనకచెర్ల బంగారు క్షేత్రం, జోనగిరి పలకల బెల్టు, చిగురుగుంట దక్షిణానికి ఉన్న బిసనత్తం బంగారు బెల్ట్‌లలో బంగారు నిక్షేపాలు కనిపించినట్టు తెలుస్తోంది. చిగురుగుంట ప్రాంతంలో సగటున 4.0 – 6.22 జి/ టఇ ఎయుతో 3467 టన్నుల ముడి ఖనిజం ఉన్నట్టు జిఎస్ఐ అంచనా వేసింది.

ఎంఎండిఆర్ చట్టం, 2015 అమలు తర్వాత, ఆంధ్రప్రదేశ్‌లోని చిత్తూరు జిల్లాలో చిగురుగుంట, బిసనత్తం బంగారు గనులు, కోలార్ పలకల బెల్ట్ గురించిన భౌగోళిక రాజకీయ నివేదికలు వచ్చిన తర్వాత వాటిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వానికి అప్పగించడం జరిగింది. ఈ రెండు బ్లాకులలో వనరుల అంచనా దిగువన పేర్కొన్నట్టుగా ఉంది :

చిగురుగుంట బ్లాకుః చిగంగుంట గని –1లో అంచనా వేసిన వనరులు సగటు 5.20 పిపిఎం బంగారంతో 1.6573 మిలియన్ టన్నుల ఖనిజం, చిగరగుంట బ్లాకు 5వ స్థాయి (చిగరగుంట గని 1ఒ2) వరకు సగటున 5.73 జి/ టఇతో మొత్తం వనరు 2.04 మిలియన్ టన్నులుగా అంచనా వేశారు.

బిసనత్తం బ్లాకుః బిసనత్తం బ్లాకులో సగటు గ్రేడ్ 4.70 జి/ టితో 173478 టన్నుల ఖనిజ వనరును అంచనా వేశారు.

ఈ విషయాన్ని రాజ్యసభకు లిఖితపూర్వకంగా ఇచ్చిన సమాధానంలో కేంద్ర బొగ్గు, గనులు, పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి శ్రీ ప్రహ్లాద్ జోషీ వివరించారు.

# ఎంఎస్ఎంఈల మధ్య నైపుణ్యా లోపాల తగ్గింపు

న్యూఢిల్లీ, ఆగష్టు 1:మైక్రో స్మాల్ మరియు మీడియం ఎంటర్‌ప్రైజెస్ మంత్రిత్వ శాఖ ఎంఎస్ఎంఈ ఒడిశా రాష్ట్రంతో సహా దేశంలోని ఎంఎస్ఎంఈల నైపుణ్య అవసరాలను తీర్చడానికి వివిధ పథకాలు మరియు కార్యక్రమాలను అమలు చేస్తోంది. స్కీమ్‌లు మరియు ప్రోగ్రామ్‌లలో టూల్ రూమ్‌లు మరియు టెక్నికల్ ఇన్‌స్టిట్యూషన్స్ స్కీమ్, టెక్నాలజీ సెంటర్ సిస్టమ్స్ ప్రోగ్రామ్, ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూషన్స్ స్కీమ్, నేషనల్ షెడ్యూల్డ్ కులాలు మరియు షెడ్యూల్డ్ ట్రైబ్ హబ్ స్కీమ్, కోయిర్ వికాస్ యోజన, ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ స్కిల్ డెవలప్‌మెంట్ స్కీమ్, ఎ స్కీమ్ ఆఫ్ స్కీమ్ ఉన్నాయి. ఇన్నోవేషన్, గ్రామీణ పరిశ్రమలు మరియు వ్యవస్థాపకత మొదలైన వాటి కింద యువత నైపుణ్యం మరియు ఇప్పటికే ఉపాధి పొందిన మానవశక్తిని తిరిగి నైపుణ్యం చేయడం కోసం వివిధ రకాల శిక్షణ కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి.

ఎంఎస్ఎంఈ మంత్రిత్వ శాఖ ఒక టూల్ రూమ్ మరియు టెక్నికల్ ఇన్‌స్టిట్యూషన్‌ను ఏర్పాటు చేసింది. అవి సెంట్రల్ టూల్ రూమ్ మరియు ట్రైనింగ్ సెంటర్ (సిటిటిసి), భువనేశ్వర్ మరియు దాని ఎక్స్‌టెన్షన్ సెంటర్‌లు (ఈసీలు) ఒడిషా రాష్ట్రంలో ఎంఎస్ఎంఈలలో సాంకేతికతను స్వీకరించడాన్ని ప్రోత్సహించడానికి ఇవి ఉపయోగపడుతున్నాయి. ఈ కేంద్రాలు బాగా నిర్మాణాత్మకమైన మాడ్యులర్, ప్రాక్టికల్ గా ఓరియెంటెడ్, విద్యావంతులైన యువత మరియు పరిశ్రమల సాంకేతిక నిపుణులకు శిక్షణ ఇవ్వడం ఆధారంగా వివిధ నైపుణ్యాభివృద్ధి శిక్షణా కార్యక్రమాలను నిర్వహిస్తాయి. డిజిటల్ ఎకోసిస్టమ్‌లో సాఫీగా సమ్మిళితం కావడానికి గ్లోబల్ సాంకేతిక పురోగతికి అనుగుణంగా అన్ని కోర్సులు క్రమం తప్పకుండా నవీకరించబడతాయి. ఈ మంత్రిత్వ శాఖ ఖాదీ మరియు గ్రామ పరిశ్రమల కమిషన్, నేషనల్ స్మాల్ ఇండస్ట్రీస్ కార్పొరేషన్, కాయిర్ బోర్డ్ మరియు నేషనల్ ఇన్స్టిట్యూట్ ఫర్ మైక్రో, స్మాల్ అండ్ మీడియం ఎంటర్‌ప్రైజెస్ మరియు డెవలప్‌మెంట్ కమిషనర్, ఎంఎస్ఎంఈ ఫీల్డ్ ఆఫీస్‌ల ద్వారా నైపుణ్యం/ఆంట్రప్రెన్యూర్‌షిప్ అభివృద్ధికి వివిధ శిక్షణా కార్యక్రమాలను కూడా నిర్వహిస్తుంది. ఈ కేంద్రాలు స్థానిక పరిశ్రమ సంఘాలు మరియు విద్యాసంస్థలతో సన్నిహితంగా పని చేస్తాయి.సిటిటిసి, భువనేశ్వర్ స్థానిక పరిశ్రమతో ఎంఎస్ఎంఈ పరిశ్రమ కన్సార్టియంను ఏర్పాటు చేసింది మరియు వివిధ సంస్థలతో ఎంఓయులు కుదుర్చుకుంది. నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ మైక్రో, మీడియం మరియు స్మాల్ ఎంటర్‌ప్రైజెస్, హైదరాబాద్, అధునాతన మేనేజ్‌మెంట్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్‌లను నిర్వహించడానికి సిఎస్ఐ ఆర్–ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మినరల్స్ అండ్ మెటీరియల్ టెక్నాలజీ మరియు ఎస్‌బిఎం యూనివర్సిటీతో కలిసి పని చేసింది. సూక్ష్మ చిన్న మరియు మధ్యతరహా పరిశ్రమల శాఖ సహాయ మంత్రి శ్రీ భాను ప్రతాప్ సింగ్ వర్మ ఈరోజు రాజ్యసభకు లిఖితపూర్వక సమాధానంలో ఈ సమాచారం అందించారు.

# రాంచీలో బాలల రక్షణ, భద్రత, సంరక్షణపై మూడవ ప్రాంతీయ సదస్సు నిర్వహించిన మహిళా, శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ

న్యూఢిల్లీ, ఆగష్టు 1:బాలల రక్షణ, భద్రత, శిశు సంక్షేమం పై కేంద్ర మహిళా, శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో 4వ ఒకరోజు ప్రాంతీయ సదస్సు సెంట్రల్ కోల్‌ఫీల్డ్స్ లిమిటెడ్ దర్భంగా హాల్‌లో జరిగింది. పశ్చిమ బెంగాల్, జార్ఖండ్, ఒడిశా, బీహార్ రాష్ట్రాలు సదస్సులో పాల్గొన్నాయి. సదస్సులో 800కు పైగా బాలల సంక్షేమ కమిటీలు (సిడబ్ల్యుసలు), జువైనల్ జస్టిస్ బోర్డులు (జెజెబిలు), గ్రామ స్థాయి పిల్లల సంరక్షణ కమిటీ (విసిపిసి) సభ్యులు, అంగన్‌వాడీ కార్యకర్తలు హాజరయ్యారు. బాలల భద్రతా, సంరక్షణ, సంక్షేమం అంశాలపై అవగాహన కల్పించడానికి దేశవ్యాప్తంగా నిర్వహించ తలపెట్టిన సదస్సుల్లో భాగంగా కేంద్ర మహిళా, శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ రాంచీలో ప్రాంతీయ సదస్సు నిర్వహించింది.

సదస్సులో కేంద్ర మహిళా, శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ, ఆయుష్ మంత్రిత్వ శాఖ సహాయ మంత్రి డాక్టర్ ముంజపర మహేంద్రభాయ్, కేంద్ర మహిళా, శిశు అభివృద్ధి అదనపు కార్యదర్శి శ్రీ సంజీవ్ కుమార్ చద్దా, జాతీయ బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్‌పర్సన్ శ్రీ ప్రియాంక్ కనూంగో పాల్గొన్నారు.

బాల్య న్యాయం చట్టం నిబంధనలకు ప్రతిపాదించిన సవరణలపై సదస్సులో ప్రత్యేకంగా చర్చలు జరిగాయి.

2022 సెప్టెంబర్ నెలలో దత్తతకు సంబంధించి చట్టంలో సవరణలు చేశారు. సవరణల వల్ల దత్తత ప్రక్రియ సులభతరం అయింది. దీనివల్ల దత్తత తీసుకున్న తల్లిదండ్రులకు కలిగిన ప్రయోజనాలను సదస్సులో ప్రస్తావించారు.

కేంద్ర మహిళా, శిశు అభివృద్ధి అదనపు కార్యదర్శి శ్రీ సంజీవ్ కుమార్ చద్దా స్వాగతోపన్యాసం చేశారు. పిల్లల దత్తత కోసం గతంలో కోర్టుల ద్వారా చర్యలు అమలు జరిగేవని ఆయన పేర్కొన్నారు. పారదర్శకత కోసం మొత్తం ప్రక్రియను క్రమబద్ధీకరించి, పటిష్టం చేశామని ఆయన వివరించారు. జిల్లా మేజిస్ట్రేట్ ద్వారా దత్తత సర్టిఫికెట్ జారీ చేయడం వల్ల అనేక ప్రయోజనాలు కలుగుతున్నాయని ఆయన చెప్పారు. చైల్డ్ హెల్ప్‌లైన్ సామర్థ్యాన్ని పెంపొందించి, అవసరమైన వారికి సకాలంలో సహాయం అందించడం లక్ష్యంగా పని చేస్తున్నామని ఆయన తెలిపారు. దీనికోసం చైల్డ్ హెల్ప్‌లైన్ అన్ని రాష్ట్రాల్లో అత్యవసర నంబర్ 112 ఏర్పాటు చేశామని ఆయన వివరించారు.

ఎన్‌సిపిసిఆర్ చైర్‌పర్సన్ శ్రీ ప్రియాంక్ కనూంగో మాట్లాడుతూ పిఎం కేర్స్ ఫర్ చిల్డ్రన్ ద్వారా తొలిసారిగా 23 ఏళ్లలోపు పిల్లలకు స్పాన్సర్‌షిప్ అందిస్తున్నామని తెలిపారు. గతంలో బాలల సంరక్షణ సేవల కింద నాన్–ఇన్‌స్టిట్యూషనల్ చైల్డ్ కేర్ కోసం నెలకు 2000 రూపాయలు అందించిన ప్రభుత్వం ఇప్పుడు దీనిని నెలకు 4000 అందిస్తోందని తెలిపారు. మిషన్ వాత్సల్య కింద జిల్లాకు 40 మంది పిల్లలు మాత్రమే ఉండాలన్న పరిమితిని తొలగించామని శ్రీ ప్రియాంక్ కనూంగో తెలిపారు .

కోవిడ్–19 మహమ్మారి కారణంగా తల్లిదండ్రులను కోల్పోయిన పిల్లలను ఆదుకునేందుకు మంత్రిత్వ శాఖ చేస్తున్న పీఎం కేర్స్ ఫర్ చిల్డ్రన్ పథకం వల్ల సుమారు 4418 మంది పిల్లలకు ప్రయోజనం కలిగిందని కేంద్ర మహిళా, శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ, ఆయుష్ మంత్రిత్వ శాఖ సహాయ మంత్రి డాక్టర్ ముంజపర మహేంద్రభాయ్ తెలిపారు. కేంద్ర మహిళా, శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ, కేంద్ర విద్యాశాఖ, గిరిజన వ్యవహారాలు, మైనారిటీ వ్యవహారాల తో సహా పలు మంత్రిత్వ శాఖల మధ్య సమన్వయం సాధించి పథకాన్ని అమలు చేస్తున్నామన్నారు.

మిషన్ వాత్సల్య పథకం కింద పిల్లలకు కలుగుతున్న ప్రయోజనాలను డాక్టర్ ముంజపర మహేంద్ర భాయ్ వివరించారు. 'బాలల రక్షణ సేవలు' పథకం స్థానంలో మిషన్ వాత్సల్య పథకం అమల్లోకి వచ్చిందన్నారు. 2021–22 నుంచి 2025–26 వరకు 15వ ఫైనాన్స్ కమిషన్ కాలంలో 'బాలల రక్షణ సేవలు' పథకం అమలు జరిగింది. సంస్థాగత,నాన్–ఇన్‌స్టిట్యూషనల్ సంరక్షణలో పిల్లలందరి ఆధార్ వివరాలు సేకరించాలని మంత్రిత్వ శాఖ రాష్ట్రాలు/కేంద్ర పాలిత ప్రాంతాలకు సూచించిందని డాక్టర్ ముంజపరా తెలియజేశారు.

మిషన్ వాత్సల్య పదకం కింద అమలు జరుగుతున్న కార్యక్రమాల వివరాలను పంచుకోవడానికి ఈ కార్యక్రమం ఒక వేదికగా ఉపయోగపడింది.

# గ్రామపంచాయతీ కార్మికుల సమ్మెకు బీఆర్ఎస్ నాయకుల మద్దతు



నిజామాబాద్, ఆగష్టు 1:బీర్కూరు మండల కేంద్రంలో గ్రామపంచాయతీ కార్మికుల సమ్మెకు బీఆర్ఎస్ నాయకులు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా మాజీ జెడ్పిటిసి ద్రోణవల్లి సతీష్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు అందరూ కలిసి బీర్కూర్ మండల కేంద్రంలోని కామప్ప చౌరస్తా వద్ద గ్రామపంచాయతీ కార్మికులు చేస్తున్న సమ్మెలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ జెడ్పిటిసి ద్రోణవల్లి సతీష్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు అన్ని రకాల ఉద్యోగులకు న్యాయం చేస్తున్నారన్నారు. గ్రామపంచాయతీ ఉద్యోగులకు, కార్మికులకు పర్మినెంట్ చేయాలని ప్రజాభిమాన నేత, ప్రజల శ్రేయస్సు కోరే బాన్సువాడ అభివృద్ధి ప్రదాత స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి ద్వారా ముఖ్యమంత్రి చంద్రశేఖర రావుకి దృష్టికి తీసుకవెళ్తామన్నారు.

ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి ద్రోణవల్లి సతీష్ పంచాయతీ కార్మికులకు 10,000 రూపాయలు, తిమ్మాపూర్ రాంబాబు 2000 రూపాయలు విరాళం అందించారు. దీనిలో భాగంగా బరంగ్ ఎడ్గి సర్పంచ్ పంచాయతీ కార్మికులకు అరటి పండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రఘు, మాజీ జెడ్పిటిసి ద్రోణవల్లి సతీష్, ఎంపిటీసీ సందీప్ పటేల్, రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు ఆవారి గంగారం, కో ఆప్షన్ ఆరిఫ్, కిష్టాపూర్ సర్పంచ్ పుల్లని బాబురావు, చించొల్లి సర్పంచ్ పెరిక పెద్ద అంబయ్య, తిమ్మాపూర్ రాంబాబు, బరంగ్ ఏడ్గి పసుపుల రమేష్, అన్నారం సర్పంచ్ కృష్ణారెడ్డి, లాడెగమా గంగాధర్, లాయక్ పటేల్, పడ్తెపు నారాయణ,దుంపల రాజు, కొరిమి రఘు, నర్ర సాయిలు తదితర మండల నాయకులు పాల్గొన్నారు.

# సాయం చేయడానికి చేతకానీ వ్యక్తులు ములుగు ఎమ్మెల్యే సీతక్క గారిని విమర్శించడం సిగ్గు చేటు

**–మొరంచ పల్లి వచ్చిన బిజెపి అధ్యక్షుడు కిషన్ రెడ్డి కి భుర్గు పేట లో చనిపోయిన కుటుంబాన్ని పరామర్శించిక పోవడం దారుణం**

**–రాష్ట్రం లో ఇటీవలే కురిసిన భారీ వర్షాల కారణంగా అస్తి నష్టం ప్రాణ నష్టం జరుగుతే కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఎందుకు స్పందించడం లేదు**

**–బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు దొందు ఒక్కేటే**

**–కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గొల్ల పెల్లి రాజేందర్ గౌడ్**

ములుగు , ఆగష్టు 1:(నేటినిజం ప్రతినిధి): ఈ రోజు ములుగు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జరిగిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం లో కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గొల్ల పెల్లి రాజేందర్ గౌడ్ మాట్లాడుతూ ఇటీవలే కురిసిన భారీ వర్షాలకు చెరువులు కుంటలు తెగి వాగులు ఉప్పొంగి అనేక గ్రామాలు ముంపుకు గురై సుమారు 15 మంది మరణిస్తే అభాగ్యులైన బాధిత కుటుంబాలను ఆదుకోవడం కోసం వాగులు వంకలు దాటి తన ప్రజలను కాపడుకోవాలి వారికి దైర్యం నింపాలి చేతనైనంత సాయం చేయాలని కొంగు పట్టి మా ప్రజలకు సాయం చెయ్యడానికి ముందుకు రావాలని పిలుపునిస్తు అనేక గ్రామాలు తిరుగుతూ బాధితులకు బియ్యం,నిత్యావసర సరుకులు అందించి అండగా ఉంటున్న మా నాయకురాలు మనస్సు ఉన్న నాయకురాలు పేదల పెన్నిధి సీతక్క గారిని బిజెపి నాయకులు విమర్శించడం సిగ్గు చేటని భారీ వర్షాలు పడి ప్రజలు ఇబ్బందులు పడుతుంటే కనీసం సాయం చెయ్యడం కూడా చతగాని వ్యక్తులు సీతక్క పై అసత్య ఆరోపణలు చెయ్యడం భాదా కరం అని తప్పుడు కూతలు కూసి బిజెపి నాయకులను వేము ఒక్కటే అడుగుతున్న బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు



కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి గారు చెల్పూర్ మొరంచా పల్లి దగ్గరకు వచ్చి పక్కనే ఉన్న బుర్గుపేట రావడానికి సమయం లేదా అని అడుగుతున్న సీతక్క ను విమర్శించే వారు ములుగు కు కిషన్ రెడ్డి గారిని రప్పించడం చాతగాదు కేంద్ర ప్రభుత్వం నుండి బాధిత కుటుంబా లను ఆదుకోవడం చతగాదు గానీ పని చేసిన వారిని విమర్శించడం మాత్రం చతనవుతుంది అని ఆయన అన్నారు

కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించాలి బాధిత కుటుంబాలను ఆదుకోవాలని మరణించిన కుటుంబాలకు ఒక్కో కుటుంబానికి 25 లక్షల చొప్పున సాయం అందించాలనిడిమాండ్ చేశార టుఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బానోత్ రవి చందర్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బైరెడ్డి బాగ్ వాన్ రెడ్డి,సీనియర్ నాయకులు శ్యామ్ సుందర్ రెడ్డి

మండల అధ్యక్షులు ఎండీ చాంద్ పాషా, వర్కింగ్ కమిటీ అధ్యక్షులు ఆకు తోట చంద్ర మౌళి, నల్లెల భరత్ కుమార్‌బండి శ్రీనివాస్,ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు మట్టే వాడ తిరుపతి,పట్టణ అధ్యక్షులు చింత నిప్పుల భిక్ష పతి,యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కుల రేవంత్ యాదవ్, యూత్ కాంగ్రెస్ నాయకులు ఉజ్వల్,బొడ రఘు, మాదారపు రాజు,యూత్ నాయకులు కారం రాజేందర్‌చెలిమల బాబు, పొడ్గుల రామ కృష్ణ,తదితరులు ఉన్నారు






# అనురాగ్ కళాశాలలో భారీ చోరీ–రూ.10లక్షల నగదు అపహరణ

నల్గొండ, ఆగష్టు 1:మండల కేంద్రంలోని అనురాగ్ ఇంజనీరింగ్ కళాశాలలో సోమవారం అర్ధరాత్రి భారీ దొంగతనం చోటుచేసుకుంది. సుమారు పది లక్షల రూపాయల వరకు నగదును దొంగలించబడినట్లు తెలుస్తుంది. దొంగతనం చేసిన వారు గ్లాస్ అద్దాలను పగలగొట్టి డ్రిల్లింగ్ మిషన్ సహాయంతో లాకర్ ను కట్ చేసి మరి నగదును దొంగలించారు.

ఎప్పటికప్పుడు పూర్తిస్థాయిలో నిఘా ఉండే కళాశాలలో దొంగతనం చోటు చేసుకోవడం చర్చినియాంసమైంది. పోలీసులు రంగ ప్రవేశం చేసి దొంగతనం జరిగిన స్థలాన్ని పరిశీలించి విచారణ కొనసాగిస్తున్నారు. పూర్తిస్థాయి విచారణలో భాగంగా జిల్లా ఎస్పీ సైతం కళాశాలకు రానున్నట్లుగా తెలుస్తుంది

# ఇంద్రకీలాద్రిపై వైభవంగా గిరి పౌర్ణమి ప్రదక్షిణలు..

అమరావతి, ఆగష్టు 1: పౌర్ణమి సందర్భముగా శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో లోకకళ్యాణార్థం, భక్త జనశ్రేయస్సు కొరకు ధర్మప్రచారం నిమిత్తం ఇంద్రకీలాద్రి గిరిప్రదక్షిణ న వైభవంగా నిర్వహించారు. మంగళవారం నిర్వహించిన గురి ప్రదక్షనలో ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ ఆలయ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ కర్నాటి రాంబాబు ఈవో భ్రమరాంబ, ట్రస్ట్ సభ్యులు మాధవి కృష్ణ తదితరులు పాల్గొన్నారు. అనంతరం వేదపండితుల మంత్రోచ్చరణలు, అమ్మవారి నామ స్మరణలు, మంగళ వాయిద్యముల నడుమ శ్రీ కామధేను అమ్మవారి ఆలయం(ఘాట్ రోడ్ ఎంట్రన్స్ వద్ద) వద్ద శ్రీ స్వామి

అమ్మవార్లుకు ఆలయ వైదిక సిబ్బంది శాస్త్రోక్తముగా పూజలు నిర్వహించగా మంత్రి కొట్టు సత్యనారాయణ పాల్గొని గిరి ప్రదక్షిణ కార్యక్రమం ను ప్రారంభించారు.

గిరిప్రదక్షిణ కార్యక్రమము శ్రీ కామధేను అమ్మవారి ఆలయము, కుమ్మరిపాలెం సెంటర్, నాలుగు స్థంబాల సెంటర్, సితార, కబేలా, పాల ఫ్యాక్టరీ, చిట్టి నగర్, కొత్తపేట, నెహ్రూ బొమ్మ సెంటర్, బ్రాహ్మణ వీధి, ఘాట్ రోడ్ మీదుగా డప్పులు తదితర సాంస్కృతిక కార్యక్రమముల నడుమ తిరిగి ఆలయమునకు చేరుకున్నారు. గిరిప్రదక్షిణ మార్గము నందు భక్తులు ప్రచార రథము లో కొలువై ఉన్న శ్రీ అమ్మవారు, స్వామి వార్లకు భక్తిశ్రద్దలతో పూలు, పండ్లు, కొబ్బరికాయ లు సమర్పించి, పూజలు చేసి, అమ్మవారిని, స్వామి వారిని ప్రార్థించి, అడుగడుగునా నీరాజనాలు సమర్పించారు. అమ్మవారి శిఖరం చుట్టూ పౌర్ణమి రోజున నిర్వహించే గిరి ప్రదక్షిణ చేస్తే భక్తుల కోరికలు త్వరగా తీరుతాయని ప్రతీతి ఉంది.

# పవార్‌తో చేతులు కలిపిన మోదీ

పుణె ఆగష్టు 1(ఎక్స్ ప్రెస్ న్యూస్ );: ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ చీఫ్ శరద్ పవార్ మంగళవారంనాడు ఒకే వేదకను పంచుకున్నారు.

ప్రధాని వేదికపైకి వస్తూనే అతిథిగా ఈ కార్యక్రమంలో పాల్గొన్న శరద్ పవార్‌కు షేక్ హ్యాండ్ ఇచ్చారు. పవార్ సైతం నవ్వుతూ తన ప్రతిస్పందన తెలియజేశారు. మహారాష్ట్రలోని పుణెలో మోదీకి 'లోకమాన్య తిలక్ జాతీయ అవార్డు' ప్రదానం సందర్భంగా ఈ సన్నివేశం చోటుచేసుకుంది. శరద్ పవార్ పార్టీ ఇటీవల రెండుగా చీలిన తర్వాత పవార్, మోదీ కలుసుకోవడం ఇదే ప్రథమం.బీజేపీకి వ్యతిరేకంగా ఐక్య విపక్ష కూటమి ఇండియా ఏర్పాటైన తరుణంలో మోదీ కార్యాలయంలో పవార్ పాల్గొనడం మంచి పరిణామం కాదని విపక్ష నేతలు పవార్‌కు సూచించినప్పటికీ ఆయన మోదీతో వేదికపంచుకోవడం ఆసక్తికరం. అయితే, ఇరువురు నేతలు వేదకపై సుమారు 75 నిమిషాలు ఉన్నప్పటికీ ముఖాముఖీ సంభాషణలు జరపలేదని తెలుస్తోంది.

# ఇనార్బిట్ మాల్‌తో 8వేల మందికి ఉపాధి.. సీఎం జగన్



విశాఖ, ఆగష్టు 1: ఇనార్బిట్ మాల్ తో 8,000 మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి లభించనుందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అన్నారు. విశాఖపట్నం కైలాసపురంలో అతిపెద్ద ఇనార్బిట్ మాల్ కు ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి భూమి పూజ చేశారు. 17 ఎకరాల సువిశాల విస్తీర్ణంలో మూడు దశల్లో కె.రహేజా గ్రూపు అభివృద్ధి చేయనున్న ఇనార్బిట్ మాల్ తొలి దశ పనులకు ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. సుమారు రూ.600 కోట్ల వ్యయంతో 6 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఇనార్బిట్ మాల్ నిర్మాణం కానుంది. దీనికి అదనంగా పార్కింగ్ కోసం ఏకంగా నాలుగు లక్షల చదరపు అడుగులను అభివృద్ధి చేయనున్నారు.

ఈసందర్భంగా సీఎం జగన్ మాట్లాడుతూ 2026 నాటికి దీన్ని అందుబాటులోకి తేవాలని రహేజా గ్రూపు నిర్దేశించుకుందన్నారు. 250కిపైగా అంతర్జాతీయ బ్రాండ్లకు వేదికగా మారనున్న ఈ మాల్ ద్వారా 8,000 మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి లభించనుందన్నారు. మాల్ నిర్మాణం కోసం పోర్టు అథారిటీకి చెందిన 17 ఎకరాలను 30ఏళ్ల పాటు లీజుకు తీసుకున్నా రన్నారు. రెండో దశలో ఐటీ క్యాంపస్‌ను అభివృద్ధి చేస్తారన్నారు. 3,000 మంది పనిచేసే విధంగా సుమారు 2.5 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఈ క్యాంపస్‌ను 2027 నాటికి అందుబాటులోకి తెస్తారన్నారు. మూడో దశలో ఫోర్ స్టార్ లేదా ఫైవ్ స్టార్ హోటల్‌ను 200 గదులు, బాంకెట్ హాళ్లతో నిర్మిస్తార న్నారు. పూర్తి పర్యావరణహితంగా భవనాన్ని నిర్మించనున్నట్లు రహేజా గ్రూపు వెల్లడించిందన్నారు. ముందుగా విశాఖ విమానాశ్రయంలో ముఖ్యమంత్రికి మంత్రులు, అధికారులు ఘనస్వాగతం పలికారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు, జిల్లా ఇన్చార్జి మంత్రి రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజని, రాష్ట్ర మంత్రులు ఆదిమూలపు సురేష్ బాబు, గుడివాడ అమర్ నాథ్, టిటిడి ఛైర్మన్ వై.వి. సుబ్బారెడ్డి, నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి, జిల్లా పరిషత్ అధ్యక్షులు జె. సుభద్ర, ఎంపి ఎంవివి సత్యనారాయణ, జిల్లా కలెక్టర్ డా. ఎ.మల్లిఖార్జున, శాసన మండలి సభ్యులు వంశీ కృష్ణ శ్రీనివాస్ యాదవ్, వరదు కళ్యాణి, శాసన సభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు, గణేష్ బాబు, తిప్పల నాగిరెడ్డి, అదీప్ రాజ్, ఉమా శంకర్ గణేష్, భాగ్యలక్ష్మి, నెడ్ క్యాప్ ఛైర్మన్ కెకె రాజు, డిసిసిబి ఛైర్మన్ కోలా గురువులు, తదితరులు పాల్గొన్నారు.

# హర్యానా లో వర్గాల మధ్య ఘర్షణ..నలుగురు మృతి.. నుహ్ జిల్లాలో కర్ఫ్యూ



గురుగ్రామ్ ఆగష్టు 1 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: హర్యానా లోని నుహ్ జిల్లాలో సోమవారం రాత్రి నుంచి కర్ఫ్యూవిధించారు. సోమవారం అక్కడ రెండు వర్గాల మధ్య ఘర్షణ చోటుచేసుకున్న విషయం తెలిసిందే. అయితే రాత్రి పూట ఎటువంటి సంఘటన జరగలేదని డీసీ ప్రశాంత్ పన్వార్ తెలిపారు. రాత్రిపూట పోలీసులు పహారా కాశారు. నుహ్ జిల్లాలో ఉన్న 8 పోలీసు స్టేషన్లలో ఛార్జ్ తీసుకోవాలని ఐపీఎల్ ఆఫీసర్లకు ఆదేశాలు జారీ చేశారు. ఖేడ్లా గ్రామంలో ప్రస్తుతం పోలీసులు తనిఖీలు నిర్వహిస్తున్నారు. అరెస్టుల నుంచి తప్పించుకునేందుకు ఆందోళనకారులు సమీప పర్వతాలవైపు పరారీ అయినట్లు తెలుస్తోంది. అందుబాటులో ఉన్న వీడియోల ఆధారంగా నిందితుల్ని అరెస్టు చేస్తున్నట్లు ఎస్పీ నరేంద్ర బిజర్నియా తెలిపారు. గురుగ్రామ్‌లోని సెక్టార్ 57లో ఉన్న ఓ మతపరమైన బిల్డింగ్‌కు నిప్పుపెట్టారు. ఆ ప్రమాదంలో ముగ్గురికి గాయాలయ్యాయి.సోమవారం వీహెచ్‌పీ ర్యాలీని నుహ్ జిల్లాలో ఓ వర్గం వారు అడ్డుకున్నారు. ఆ సమయంలో ఘర్షణ తలెత్తింది. ఆ దాడుల్లో ఇద్దరు హోంగార్డులు మృతిచెందారు. మరో 15 మంది గాయపడ్డారు. ఇరు వర్గాల వాళ్లు రాళ్లు రువ్వుకున్నారు, కార్లకు నిప్పుపెట్టారు. నుహ్ జిల్లాలో శాంతి భద్రత స్థాపన కోసం 20 కంపెనీల రాపిడ్ యాక్షన్ ఫోర్స్ దళాలు కావాలంటూ కేంద్రాన్ని హర్యానా సర్కార్ కోరింది. సోహ్నా, మనేశ్వర్, పటౌడి ప్రాంతాల్లో ఇంటర్నెట్ సేవల్ని నిలిపివేశారు. హర్యానా హింసకు చెందిన ఘటనల్లో పోలీసులు 20 కేసుల్ని నమోదు చేశారు. ఇప్పటి వరకు మృతుల సంఖ్య నాలుగుకు చేరుకున్నది. తాజాగా గురుగ్రామ్‌లో మసీదుపై దాడి జరిగినట్లు తెలుస్తోంది.

